

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 22 జనవరి 2025 5 పేజీలు




### సంక్షేమ పథకాల

# అమలు నిరంతర ప్రక్రియ

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- లోలం గ్రామసభలో కలెక్టర్ స్పష్టీకరణ



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ఇందల్వాయి మండలం లోలం గ్రామం లో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా (మిగతా 2లో)

### అర్హులైన ప్రతి ఒక్కరికి

# ప్రభుత్వ పథకాలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య- బిక్కనూర్**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చెప్పారు. మంగళవారం మండలంలోని బాగిర్తిపల్లిలో నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇతర ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పథకాలు అందించడం నిరంతర ప్రక్రియ అని ఆయన చెప్పారు. గ్రామ సభలలో లబ్దిదారుల జాబి తాలను తెలియపరచి ఆమోదం తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు రైతు భరో సా ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూముల వివరాలు గ్రామ సభల్లో తెలియజేయాలని అన్నారు. భూమిలేని పేదలు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పనిచేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద లబ్ది పొందవచ్చని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కొర కు దరఖాస్తు చేసుకోవచ్చని నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు వచ్చిన దరఖాస్తులపై విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు (మిగతా 2లో)

### పిరమిడ్ మోసాల భారిన పడకుండా

# అప్రమత్తంగా ఉండాలి

- గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి...
- కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధూ శర్మ



**సూర్య, కామారెడ్డి బ్యూరో**

గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధూ శర్మ సూచించారు. సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా జిల్లా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు,హెర్బల్,హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మళ్లీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు .గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారని హెచ్చరించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల కామారెడ్డి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని,ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని,రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో (మిగతా 2లో)

### నిరసనల మధ్య

# కొనసాగిన గ్రామసభలు



**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లబ్ధిదారుల ముసాయిదా గ్రామసభలు మొదటి రోజు మండలంలో నిరసనల మధ్య కొనసాగాయి. మంగళవారం బిక్కనూర్, అంతంపల్లి, మోటాట్ పల్లి, సిద్ధిరామేశ్వర్ నగర్, భాగీరతి పల్లి, లక్ష్మీదేవునిపల్లిలలో కొనసాగాయి. ఈ సందర్భంగా (మిగతా 2లో)

### అర్హులైన పేద వారికే

# ప్రభుత్వ పథకాలు అందజేయాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**సూర్య,మాక్లూర్**

2లో





# ఆశ వర్కర్ల మహాపాదయాత్ర విజయవంతం

## - కాంగ్రెస్ సర్కార్....అసెంబ్లీలో ఆశలకు ఫిక్స్డ్ వేతనం 18,000 నిర్ణయించుకుంటే సమ్మెకు సిద్ధం కండి

## - జిల్లా కార్యదర్శి నూర్జహాన్... పిలుపునిచ్చారు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈరోజు ఆశ వర్కర్ల మహాపాదయాత్ర బోర్గం బ్రిడ్జి నుండి వినాయక నగర్ పులాంగ్ చౌరస్తా మీదుగా ధర్నా చౌక్ కు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ. 18,000/-లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా (ది. 09-10-2023న) హైదరాబాద్, కోఠి కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించాం. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు గారు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారు. కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఎఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. డైరెక్టర్ గారి



హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెను విరమించారు. వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమీషనర్ గారు స్పందిస్తూ రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ. 50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. పై హామీల్లో ప్రింటెడ్ రిజిష్టర్స్ ఇచ్చారు. స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు ఈ సంవత్సర కాలంలో మంత్రులకు, ఎంఎల్ఎలకు, ఉన్నతాధికారులకు ఆశాలు అనేక విజ్ఞప్తులు చేశారు. నిరంతరం ఆందోళనా – పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశాలు గురవుతున్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీని అమలు చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు మహాపాదయాత్రకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించారు . అనంతరం ఆశా వర్కర్ల పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రకు సిఐటియు జిల్లా అధ్యక్షులు సంఘీభావం తెలిపారు పాదయాత్రలో వికలాంగుల జిల్లా ప్రధాన కార్యదర్శి వేషాల గంగాధర్ సంఘీభావం తెలిపారు పాదయాత్రకు ప్రజానాట్యమండలి శిల్ప లింగం సంఘీభావం తెలిపారు. ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత సంఘీభావం తెలిపారు. మెడికల్ రిప్స్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రాజ్ లక్ష్మీకాంత్ సంపత్ శ్రీనివాస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్ మహాపాదయాత్రకు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు సుకన్య రేణుక, బాలమణి, రేణుక రమ రాధా విజయ తనుజ వనిత రేష్మ లలిత బాలమణి భాగ్య స్వప్న లావణ్య కవిత లక్ష్మి సాహిర రేవతి చందన మోహన్ ఆజాద్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 25 వేల రూపాయల విలువ గల బంగారాన్ని బాధితుని అందజేసిన ట్రాఫిక్ పోలీసులు

**సూర్య ఇందూరు**



ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి డ్రంకెన్ డ్రైవ్ వెహికల్ షూరిటీ కొరకు జనార్ధన్ వ్యక్తి రాగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు తన వద్ద ఉన్న లి3 గ్రాములు విలువ 25 వేలులి విలువ గల బంగారాన్ని పోగొట్టుకోగా అట్టి బంగారాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్ ఫైజుద్దీన్ కి దొరకగా అట్టి వ్యక్తిని గుర్తించి ఈ రోజు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మరియు సిబ్బంది అతని కి అప్పగించడం జరిగినది, ఇట్టి సందర్భముగా కానిస్టేబుల్ ఫైజుద్దీన్ నీ ఇన్స్పెక్టర్ అభినందించడం జరిగినది మరియు బాధితుడు సంతోషాన్ని వ్యక్తం చేసి, ట్రాఫిక్ వారికి ధన్యవాదములు తెలిపినారు.

## గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు

**సూర్య రెంజల్**



మండలంలోని బాగేపల్లి, అంబేద్కర్ నగర్, బోర్గం, దండిగుట్ట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి నటువంటి ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో గ్రామసభల ను నిర్వహించగా ప్రత్యేక అధికారులు తాహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపర్డెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ హైమద్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలలో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నటువంటి పథకాలను తెలిపి, దరఖాస్తులు చేసుకోలేని వారికి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, సునీల్, రాణి, శబనం, నాయకులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి కుర్చీలు, బకెట్లు అందజేత

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రానికి ఇటీవల 108 వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది. అందులో పని చేస్తున్న సిబ్బంది రాత్రనకా.. పగలనకా.. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారని గ్రహించి.. మండల కేంద్రానికి చెందిన బల్ల ఆంజనేయులు 108 సిబ్బందికి గురువారం రోజున కుర్చీలు, బకెట్లు మరియు నిత్యావసర వస్తువులు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు సాధకబాధకాలు అర్థంచేసుకొన్న బల్ల ఆంజనేయులు గారికి 108 సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయి.

**- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో మంగళవారం ప్రజాపాలన వార్డు సభలో సబ్ కలెక్టర్ కిరణ్మయి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ప్రజల నుండి రేషన్ కార్డు లేని వారి దరఖాస్తులను స్వీకరించాలని, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పై ప్రజల సలహాలు సూచనలు స్వీకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు అమీర్ చావుస్, వార్డు అధికారి, సంబంధిత శాఖల అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

**- అడిషనల్ కలెక్టర్ అంకిత్..**

**సూర్య - నవీపేట్**



విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల హాస్టళ్లను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాష్ రూమ్, భోజనశాల, తరగతి గదులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. హాస్టల్ లో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారికి మెమో జారీ చేయాలని సిసి ని ఆదేశించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. అంతకుముందు అనంతగిరి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని గ్రామసభను ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు కృషి చేయాలని ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగ్ నాథ్, ఏవో నవీన్ కుమార్, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## CEIR PORTAL ద్వారా 71 సెల్ ఫోన్ రికవరి చేసి ఇచ్చిన అదనపు పోలీస్ కమీషనర్(అడ్మిన్)

**సూర్య ఇందూరు**




నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో సెల్ ఫోన్ లు పోయిన వారివి దాదాపు 71 రికవరి చేయడం జరిగిందని,ఈ మొత్తం 71 సెల్ ఫోన్లను CEIR PORTAL ద్వారా రికవరి చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు వారి సెల్ ఫోన్లను వాడడంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎవ్వరైనా వారి సెల్ ఫోన్ పోయినట్లయితే వారు CEIR PORTALద్వారా అట్టి నంబర్ ను www.ceir.gov.in వెబ్ సైటు లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలి అని, అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్ ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు ఈ పద్ధతిని సద్వినియోగపర్చుకోవాలని తెలియజేశారు.ఈ విధంగా రికవరి చేసిన సెల్ ఫోన్ లను నేడు పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) జి. బస్వారెడ్డి ఆధ్వర్యంలో 71 మందికి ఇవ్వడం జరిగింది.ఇందులో కృషిచేసిన బి. మాన్ సింగ్,పి.సి: 663 బోధన్ టౌన్ పి.యస్., డి. అనుషా మహిళా పి.సి 2704, టౌన్ 1 పి.యస్. ఆర్. సుష్మ, మహిళా పి.సి :2312 ఐ.టి సెల్, లను ప్రశంసా పత్రములు ఇచ్చి అభినందించడం జరిగింది.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కార్యకర్తల కుటుంబాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు.ఎక్కపల్లి ఎంపీటీసీ విట్టల్ తండ్రి సంగ్య నాయక్,లింగంపేట్ మాజీ ఎంపీపీ మోదం సాయిలు మామయ్య ఐలాపూర్ లో ఇటీవలే మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు.మృతికి గల కారణాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు.వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, కొర్పోల్ మాజీ సర్పంచ్ కవిత నర్సింలు, సతీష్ ఎల్లారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గన్ను నాయక్, విట్టల్,రూప్ సింగ్,గుండ బాలకిషన్,రాజశేఖర్ రెడ్డి,మైపాల్ రెడ్డి,సాయిరాం,పర్వయ్య,సంపత్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,పరంధాములు,భాస్కర్, సాయిలు,సుదర్శన్ తదితరులున్నారు.

## పేలిన ట్రాన్స్ ఫార్మర్ కామారెడ్డి లో విద్యుత్ సబ్ స్టేషన్ దగ్ధం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన పట్టణంలోని స్థానిక రాజీవ్ పార్క్ సమీపంలోని గల 33/11కె వి సబ్ స్టేషన్ లో ప్రమాదవశాత్తు భారీ ఎత్తున మంటలు రావడంతో ఒక్క సారిగా విద్యుత్ అధికారులు ఉలిక్కిపడ్డారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఒకవైపు రోడ్డును మూసివేశారు సబ్ స్టేషన్కు అర కిలోమీటర్ మేరా ఎవరిని వెళ్లనివ్వలేదు ట్రాన్స్ఫార్మర్ నుంచి ఆయిల్ వస్తు మంటలు తీసి పడుతుండడంతో ఫైర్ ఇంజన్ సాయంతో మంటలు ఆపే ప్రయత్నం చేస్తున్నారు.ఈ మేరకు ఉన్నతాధికారులకు తెలిసిన సమాచారంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సబ్ స్టేషన్ పక్కనే రైస్ మిల్లు ఉండడంతో మంటలు పక్కన వ్యాపించకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవడం ఫైర్ ఇంజన్ తో మంటలు అదుపులోకి వచ్చాయి.అంతేకాకుండా పోలీసులు విద్యుత్ సిబ్బంది అధికారులు పరిస్థితిని సమీక్షించారు.. ఈ మేరకు సుమారు కోటి రూపాయలు నష్టం వాటిల్లుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు విద్యుత్ అధికారులుఎస్ ఈ శ్రవణ్ కుమార్ డిఈ చక్రవర్తి ఏడీలు ఏఈ లు ఇతర సిబ్బంది తో పాటు పోలీస్ అధికారులు ఫైర్ ఇంజన్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట

**సూర్య- బిక్కనూర్**



గ్రామాలలో మౌలిక వసతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. మంగళవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి రోడ్డు నిర్మాణ పనులకు నిధులు కేటాయించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి,మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నరసారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాపురెడ్డి,వినోద్ గౌడ్, అఖిలపక్ష నాయకులు రెడ్డిగారి రమేష్ రెడ్డి, శశి కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.

## - మత్తు పదార్థాలకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి. - తెలంగాణ నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఎస్పీ కృష్ణ చైతన్య

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి -**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రెండవ రోజు డిగ్రీ, పీజీ విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో వక్తలు గంప నాగేశ్వరరావు, ప్రదీప్, శ్రీపాదం ావు, బాలలత, వేణుకళ్యాణ్ మాట్లాడుతూ., విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి సిద్ధపడాలని కష్టాలతోనే ప్రతి ఒక్కరి జీవితం ప్రారంభమవుతుందని ఆ కష్టాలను తొలగించ ుకోవడానికి గల మార్గాలను అన్వేషించుకోవాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారానే వ్యక్తులు విజయ అవకాశాలను పొందుతారని దానికి సరైన ప్రణాళిక, క్రమశిక్షణ మార్గదర్శకత్వం అవసరమని విద్యార్థులకు సూచించారు.




విద్యా విధానంలో మార్పులు రావలసిన అవసరం ఉందని జీవితానికి అవసరమైన పాఠాలు నేర్పించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షులు చిలువేరి మారుతిని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు అభినందించారు. తెలంగాణ నార్కోటిక్ డిపార్ట్మెంట్ ఎస్పీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ., మత్తు పదార్థాలకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు, ఎక్కడైనా మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే నార్కోటెక్స్ డిపార్ట్మెంట్‌ను సంప్రదించాలని తప్పుడు మార్గంలో వెళ్లే వారికి చట్ట ప్రకారం శిక్షలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్, కో చైర్మన్ లయన్ ఉప్పల హరిధర్, లయన్ కైలాస్ భూపేష్, రీజియన్ చైర్మన్ విజయానంద్, ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షులు నక్క నవీన్, లయన్స్ క్లబ్ వివేకానంద కార్యదర్శి లయన్ కృష్ణ హరి, క్యాషియర్ లయన్ మురికి రాజశేఖర్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, సాందీపని విద్యా సంస్థల డైరెక్టర్లు హరిస్మర్ రెడ్డి, బాలాజీ సదాశివరెడ్డి, సత్యనారాయణ, నవీన్, లైన్స్ క్లబ్ సభ్యులు ఇంపాక్ట్ మోటివేటర్లు పాల్గొన్నారు.



## వెంకంపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ

**సూర్య నాగిరెడ్డి పేట్**

మండలంలోని వెంకంపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ మంగళ వారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26న ప్రారంభించబోయే హామీల్లో రేషన్ కార్డు,రైతు భరోసా,మరియు ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై గ్రామస్తులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,అగ్రికల్చర్ ఏవో సాయి కిరణ్,డిప్యూటీ తసల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ సుభకర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ పాల్గొన్నారు.

## వికేవి కన్వెన్షన్ హాల్లో దివ్యాంగులకు ఐడెంటిఫికేషన్ క్యాంప్

### -ఇంచార్జ్ సిడిపిఓ స్వరూప రాణి

**సూర్యలింగంపేట్ (ఎల్లారెడ్డి)**

నేడే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వికేవి కన్వెన్షన్ హాల్లో దివ్యాంగులకు ఐడెంటిఫికేషన్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఎల్లారెడ్డి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిడిపిఓ స్వరూప రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ,అలీంకో సంస్థ ద్వారా ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిధిలోని ఎల్లారెడ్డి,గాంధారి, తాడ్వాయి,లింగంపేట్, సదాశివనగర్,నాగిరెడ్డిపేట్, రామారెడ్డి,రాజంపేట్ మండలాల దివ్యాంగులకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వికెవి కన్వెన్షన్ హాల్లో ఐడెంటిఫికేషన్ క్యాంప్ ఉంటుందని అర్హులైన దివ్యాంగులు హాజరుకావాలని పేర్కొన్నారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ పొందుటకు కనీసం 80 శాతం వైకల్యం కలిగి ఉండాలన్నారు. ఇతర సహాయ ఉపకరణాలకు కనీసం 40 శాతం కలిగి ఉండాలన్నారు. ప్రతి దివ్యాంగులు ఆధార్ కార్డు,సదరం కార్డ్,తహసిల్దార్ జారీచేసిన ఆదాయ ధ్రువపత్రం,నెలసరి ఆదాయం 22,500 కంటే ఎక్కువ ఉండరాదని తెలిపారు. దరఖాస్తు దారుని వయసు 16 సంవత్సరాలు కంటే తక్కువ ఉండరాదు అని పేర్కొన్నారు. వైకల్యం కనబడే విధంగా ఉన్న ఫోటోలు ఒక్కొక్క దరఖాస్తు రెండు చొప్పున గత చేయాలని సూచించారు. క్యాంపు హాజరయ్యే దివ్యాంగులు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ తోపాటు ఆధార్ కార్డు కలిగి ఉండాలన్నారు. లేదా ఆన్లైన్లో సెంటర్లో అప్లై చేసిన రసీదు అయిన తీసుకురావాలని పేర్కొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

### - అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**సూర్యలింగంపేట్**



అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఇందిరమ్మ భరోస పథకంలోని రేషన్ కార్డులు,ఇ ందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అన్నారు. అసలైన లబ్ధిదారులకు పథకాలు చేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రానివారు ఎవరు అధైర్య పడవద్దు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే అర్హులైన పేదలకు భరోసా పథకాలు అందుతాయి పేర్కొన్నారు. మండలంలోని బానాపూర్, భవానిపేట్, బాణాపూర్ తండా,బోనాల్,జల్దిపల్లి,కొర్పోల్, ముంబాజిపేట్, కొండాపూర్, ముంబాజి పేట్ తాండ,రాంపూర్, గ్రామాల్లో లింగంపేట్ ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో ప్రజలు పాల్గొని భరోసా పథకాలపై దరఖాస్తులు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్,వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శిలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైకల్యం కలిగిన వికలాంగులకు ఉపకరణాల పంపిణీ

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

వివిధ రకాల వైకల్యం కలిగిన వికలాంగులకు ఉపకరణాలు అలీమ్ కో వారిచే పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. స్థానిక కేవిఎస్ గార్డెన్ లో వికలాంగులకు ఉపకరణాల పంపిణీ కోసం ఎంపిక శిబిరాన్ని మంగళవారం అలీం కో హైదరాబాద్, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి శిబిరానికి 572 మంది కామారెడ్డి నియోజక వర్గంలోని దివ్యాంగులు హాజరైనారు. ఇందులో ఎంపికచేయబడిన వారికి అలీం కో వారు ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఇట్టి శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. అర్హత కలిగిన వారికి ఉపకరణాలు అందించాలని తెలిపారు. అనంతరం భేటీ బాచావు భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు అయిన సందర్భంగా సంతకాల సేకరణలో భాగంగా కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ఏ.ప్రమీల, దోమకొండ, కామారెడ్డి సి.డి. పి. ఒ.లు, సిబ్బంది పాల్గొన్నారు.





## గండి మాసనీ పేట్ గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవమ్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని గండివ ాసా నిపేట్ గీత పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షుడు డి. సాయాగౌడ్ ఆధ్వర్యంలో 16 మంది సభ్యులతో కలిసి ఏకగ్రీవ ంగా ఎన్నికలు జరిగినట్లు గౌరవ అధ్యక్షుడు సాయ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ అధ్యక్షులుగా దొనుగామ ప్రభాకర్ గాడ్ ఉపాధ్యక్షులుగా- గడ్డం జగన్ గౌడ్ కార్యధర్శిగా దానుగామ వితలో గౌడ్ డైరెక్టర్లుగా జి. విఠల్ గాడ్, బి. కూమార్ గౌడ్ లను ఏకశ్రవంగాఎన్నుకున్నట్లు తెలిపారు

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు జారీ చేస్తారు

### - ఎవరు కూడా అధైర్యాపడొద్దు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ, చివరి లబ్ధిదారుల వరకు రేషన్ కార్డులను జారీ చేస్తుందని ఈ విషయమై ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రేషన్ కార్డు రాని కుటుంబాలు ఉంటే ఎవరు కూడా ఆందోళన, చెందద్దని, గ్రామాల్లో వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉండే పార్టీ అని నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగం కు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామన్నారు.

## సర్వ సమాజ్ అధ్యక్షుడిగా నీలం రవి

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులుగా నీలం రవి ఎన్నిక య్యారు. మంగళవారం స్థానిక అంగడి బజారు లోని సర్వ సమాజ్‌లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడి గా నీలం రవి, ఉపాధ్యక్షులుగా బర్ల మోహన్, కార్యదర్శిగా పర్స నవీన్, కోశాధి కారిగా కాపు కుమ్మరి హరీష్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన వీరిని పలువురు పూల మాల, శాలువాలతో సత్కరించారు.

## సాలూర లో గ్రామసభ

**సూర్య, బోధన్**

నిజామాబాద్ జిల్లా సాలూర మండలం సాలూర గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన గ్రామసభ ఆరు గ్యారెంటీలను అమలు చేయనున్న రైతు భరోసా , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పథకాల అమలు కోసం ఉన్నతాధికారుల ఆదేశానుసారం గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాలూర ఎమ్మార్వో. శశిభూషణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ, ప్రవీణ్, మండల అధికారులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

